ఆకాశవాణి హైదరాబాద్ కేంద్రం

జాతీయ వార్తా విభాగం

జాతీయ వార్తలు

తేదీ: 14.04.2024 సమయం: 12.30 గంటలు

ముఖ్యాంశాలు

1. దేశాభివృద్ధికి డాక్టర్ అంబేద్కర్ దార్శనికత స్ఫూర్తిదాయకమని ప్రధానమంత్రి నరేంద్రమోదీ వ్యాఖ్యానించారు. అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధన్ కర్, ఘనంగా నివాళులర్పించారు.
2. తొలి విడత ఎన్నికల తేది దగ్గర పడుతుండటంతో లోక్ సభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. బీజేపీ సీనియర్ నేత , ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు కర్ణాటకలో ఎన్నికల ప్రచారంలో పాల్గొంటారు.
3. వచ్చే లోకసభ ఎన్నికల కోసం బీజేపీ పార్టీ "సంకల్ప్ పత్ర" పేరుతో రూపొందించిన మేనిఫెస్టోను ఈరోజు పార్టీ సీనియర్ నేత, ప్రధానమంత్రి నరేంద్ర మోదీ ఢిల్లీలో విడుదల చేశారు.
4. ఐపిఎల్ క్రికెట్ లో ఈరోజు రెండు మ్యాచ్ లు జరగనున్నాయి. కోల్‌కతా నైట్ రైడర్స్ , లక్నో సూపర్ జెయింట్స్‌జట్టుతో - చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్టుతో తలపడతాయి.

## REV. PM TRIBUTE-AMBEDKAR

భారత రాజ్యాంగ రూపశిల్పి డాక్టర్ బీఆర్ అంబేద్కర్ 134వ జయంతి సందర్భంగా రాష్ట్రపతి ద్రౌపది ముర్ము, ఉప రాష్ట్రపతి జగదీప్ ధంకర్, ప్రధానమంత్రి నరేంద్రమోదీ ఈరోజు పార్లమెంట్ ప్రాంగణంలోని అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ సందర్భంగా దేశ ప్రజలకు శుభాకాంక్షలు తెలిపారు. సామాజిక మార్పుకు మార్గ దర్శకుడు, బహుముఖ వ్యక్తిత్వం కలిగిన బాబాసాహెబ్ అంబేద్కర్ న్యాయ నిపుణులుగా,

విద్యావేత్తగా, ఆర్థికవేత్తగా, సంఘసంస్కర్తగా, రాజకీయ నేతగా దేశానికి, సమాజానికి విశేషమైన సేవలందించారని రాష్ట్రపతి తన సందేశంలో పేర్కొన్నారు. డాక్టర్ అంబేద్కర్ ఆశయాలను అనుసరించి దేశ సమగ్రాభివృద్ధికి సమిష్టిగా కృషి చేయాలని ఆమె ప్రజలకు విజ్ఞప్తి చేశారు. డాక్టర్ అంబేద్కర్ సూచించిన ఆదర్శాలను పాటించి, న్యాయమైన, సమ సమాజ సాధన సాకారం చేసే దిశగా కృషి చేయాలని ఉప రాష్ట్రపతి ప్రజలను కోరారు. డా. అంబేద్కర్ దృక్పథం, భావి భారత పురోగతి కి ఉతమిచ్చిందని ప్రధాన మంత్రి అన్నారు. దేశాభివృద్ధికి డాక్టర్ అంబేద్కర్ దార్శనికత స్ఫూర్తిదాయకమని వ్యాఖ్యానించారు. మేక్ ఇన్ ఇండియా, స్మార్ట్ సిటీ మిషన్, ముద్రా యోజన, స్టార్టప్ ఇండియా, స్టాండ్ అప్ ఇండియా వంటి కార్యక్రమాలు దేశంలోని యువ ఆవిష్కర్తలు, పారిశ్రామికవేత్తలను సమన్వయ పరిచిందని, సమగ్ర అభివృద్ధి దిశగా ప్రస్తుత భారత్ ముందుకు వెళ్తోందని ప్రధానమంత్రి మోదీ అన్నారు.

NSD

**ELECTIONS:**

తొలి విడత లోక్ సభ ఎన్నికల ప్రచారం ఊపందుకుంది. ప్రధాన రాజకీయ పార్టీలు తమ అభ్యర్థులకు మద్దతు కూడగట్టేందుకు విస్తృతమైన ప్రచారాన్ని కొనసాగిస్తున్నాయి. తొలి దశలో 17 రాష్ట్రాలు, 4 కేంద్ర పాలిత ప్రాంతాలలోని 102 లోక్ సభ నియోజకవర్గాలకు, సిక్కిం లోని 32, అరుణాచల్ ప్రదేశ్ లోని 60 అసెంబ్లీ స్థానాలకు ఈనెల 19న తొలి విడత ఓటింగ్ జరుగుతుంది. బీజేపీ సీనియర్ నేత , ప్రధానమంత్రి, నరేంద్రమోదీ ఈరోజు కర్ణాటకలో పర్యటిస్తారు. ఈ మధ్యాహ్నం మైసూరులో జరిగే బహిరంగ ర్యాలీలో మోదీ ప్రసంగిస్తారు.

**REV. PM-KARNATAKA VISIT**

ఈ బహిరంగ సభకు మైసూరు, చామరాజనగర్, మాండ్య, హాసన్ లోక్‌సభ నియోజకవర్గాలకు చెందిన పార్టీ కార్యకర్తలు హాజరవుతారు. మంగళూరులో సాయంత్రం శ్రీ నారాయణ గురు సర్కిల్ నుండి నవభారత్ సర్కిల్ వరకు రోడ్ షో నిర్వహి స్తారు. మోదీ రోడ్ షో నేపథ్యంలో

అధికారులు వాహనాల రాక పోకలకు ప్రత్యామ్నాయ ఏర్పాట్లు చేశారు.

**NSD**

**PM-KERALA**

రాత్రికి కొచ్చి చేరుకుని రెండు బహిరంగ సభలలో తమ అభ్యర్థులకు మద్దతుగా ప్రచారం నిర్వహిస్తారు. కాగా, రేపు ఉదయం , అలత్తూరు రిజర్వ్ డ్ నియోజకవర్గం పరిధిలోని కున్నంకుళం సమీపంలో చెరువట్టానిలో ఎన్డిఎ అభ్యర్థి డాక్టర్ టిఎన్ సరసుకు మద్దతుగా మోదీ బహిరంగ సభలో ప్రసంగిస్తారు. తరువాత , అట్టింగల్‌కు బయలుదేరి , అక్కడ కట్టకాడలోని క్రిస్టియన్ కాలేజీ గ్రౌండ్‌లో జరిగే మరో సమావేశంలో ప్రసంగిస్తారు . అక్కడ పార్టీ అభ్యర్థిగా విదేశాంగ శాఖ సహాయ మంత్రి వి మురళీధరన్‌ను బిజెపి రంగంలోకి దింపింది. మధ్యాహ్నానికి తిరిగి కొచ్చి చేరుకుని న్యూఢిల్లీకి బయలుదేరి వెళ్తారు.

**NSD**

**BJP-MANIFESTO**

వచ్చే లోక్‌సభ ఎన్నికల కోసం బీజేపీ ఈరోజు "సంకల్ప్ పత్ర" పేరుతో మేనిఫెస్టోను విడుదల చేసింది. న్యూఢిల్లీలోని పార్టీ ప్రధాన కార్యాలయంలో పార్టీ సీనియర్ నేత , ప్రధానమంత్రి నరేంద్ర మోదీ మేనిఫెస్టోను విడుదల చే శారు. పేదలు, యువత, రైతులు, మహిళల అభివృద్ధి ప్రధానాంశంగా ఈ మేనిఫెస్టోని రూపొందించారు. ఈ సందర్భంగా బిజెపి సీనియర్ నేత, రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ మాట్లాడుతూ... గత పదేళ్లలో మోదీ ప్రభుత్వం చేపట్టిన కార్యక్రమాలు కొనసాగుతాయని చెప్పారు. ప్రధానమంత్రి నరేంద్రమోదీ నాయకత్వంలో బీజేపీ తమ వాగ్దానాలన్నింటినీ నెరవేర్చుతుందన్నారు. గత పదేళ్లలో మోదీ నాయకత్వంలో దేశప్రజలకు చేసిన ప్రతి వాగ్దానాన్ని నెరవేర్చినందుకు తాము సంతోషిస్తున్నామని అన్నారు. 2014 సంకల్ప పత్రమైనా, 2019లో ఇచ్చిన హామీలైనా ప్రతి ఒక్కదాన్ని నెరవేర్చామని చెప్పారు. ఈ కార్యక్రమంలో కేంద్ర హోం మంత్రి అమిత్ షా, బీజేపీ జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డాతో సహా పలువురు సీనియర్ నేతలు ఈ కార్యక్రమంలో

పాల్గొన్నారు.

**NSD**
**DRDO-ANTI TANK MISSILE**

స్వదేశీ పరిజ్ఞానంతో తయారైన మానవ సహిత యాంటి ట్యాంక్ నిర్దేశిత మిసైల్ వెపన్ సిస్టమ్ ను భారత రక్షణ పరిశోధన అభివృద్ధి సంస్థ **DRDO** భారత సైన్యంతో కలిసి సంయుక్తంగా పరిక్షించింది. రాజస్థాన్ లోని ఫోఖ్రాన్ లో నిన్న జరిపిన పరీక్షలు విజయవంతమయ్యాయి. అధునాతన యుద్ధ ట్యాంకులపై పగలు, రాత్రిళ్లు దాడి చేసే సామర్థ్యం ఈ నూతన క్షిపణి కలిగివుంది. యుద్ధరంగంలో శత్రు సైనికుల ట్యాంకర్లను ఎదుర్కోవటంలో ఈ విధానం మరింత దోహదపడుతుందని, భారత సైన్యంలో దీనిని పొందుపరిచేందుకు చివరిస్థాయి పరిశీలనకు సిద్ధంగా ఉందని రక్షణ మంత్రిత్వ శాఖ పేర్కొంది. రక్షణ రంగంలో స్వయం సామర్థ్య పురోగతి మరోసారి వెల్లడైందని పేర్కొంటూ రక్షణ మంత్రి రాజ్ నాథ్ సింగ్ **DRDO ను,** భారత సైన్యాన్ని ప్రశంసించారు.

NSD

**REv. VISHU – KERALA**

మలయాళ నూతన సంవత్సరం, కేరళలో ప్రతిష్టాత్మకమైన పండుగ విషు ను, ఆ రాష్ట్రంతో పాటు ప్రపంచ వ్యాప్తంగా గొప్ప ఉత్సాహంతో జరుపుకుంటారు. మలయాళ సాంప్రదాయ క్యాలెండర్ ప్రకారం మేదం నెల మొదటి రోజును విషు కొత్త సంవత్సరం ప్రారంభంగా జరుపుకుంటారు. పంటలు, కుటుంబ శ్రేయస్సు వృద్ధి చెందుతుందని ప్రజలు భావిస్తారు. ప్రధానంగా ఈ రోజున శ్రీకృష్ణుడిని పూజిస్తారు. గురువాయూర్, శ్రీపద్మనాభస్వామి దేవాలయం, శబరిమలతో పాటు, మరిన్ని ప్రధాన దేవాలయాలలో పువ్వులు, పండ్లు, కూరగాయలు, బంగారం, నాణేలు తదితరాలతో శ్రీకృష్ణుడిని పూజించే సాంప్రదాయం "విశుక్కని"తో రోజు ప్రారంభమవుతుంది. పలు ఆలయాల వద్ద ఈరోజు తెల్లవారుజాము నుండే పెద్ద సంఖ్యలో భక్తులు పోటెత్తారు. నూతన సంవత్సర వేడుకలు ఘనంగా జరుగుతున్నాయి. NSD

**TELANGANA – MIM**

త్వరలో జరగనున్న లోక్ సభ ఎన్నికల్లో అఖిల భారత మజ్లీస్ ఇత్తేహదుల్ ముస్లీమిన్ పార్టీ ఏ పార్టీతోను పొత్తు పెట్టుకోవడం లేదని ఆ పార్టీ అధ్యక్షుడు అసదుద్దీన్ ఓవైసీ స్పష్టం చేశారు. తమ పార్టీ కార్యకర్తలు నిరంతరం శ్రమిస్తున్నారని, తమ పార్టీ విజయం సాధిస్తుందని అని ఆశావభావం వ్యక్తం చేశారు. సిఎఎ అమలు పట్ల తమ పార్టీ వైఖరి మారదని, దీనిని వ్యతిరేకిస్తున్నామని పేర్కొన్నారు. నిన్న ఫలక్ నుమా ప్రాంతంలో ఇంటింటికి తిరిగి ప్రచారాన్ని చేపట్టారు. ఉత్తర ప్రదేశ్ లో తమ భావ జాలాన్ని అర్థం చేసుకున్న వారితో కలిసి ముందుకెళ్తున్నామని, తెలంగాణలో ఏ పార్టీతోను పొత్తు లేకుండా పోటీ చేస్తున్నామని పేర్కొన్నారు. తెలంగాణలోని 17 లోక్ సభ స్థానాలలో ఎంఐఎం పార్టీ ఒక్క లోక్ సభ స్థానాన్ని కలిగివుంది.

NSD

**MEA-IRAN-ISRAEL**

ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య పెరుగుతున్న ఉద్రిక్తతలపై భారత విదేశీ వ్యవహారాల మంత్రిత్వ శాఖ ఈరోజు తీవ్ర ఆందోళన వ్యక్తం చేసింది. ఇజ్రాయెల్ - ఇరాన్ మధ్య శత్రుత్వం పెరగడం పట్ల దేశం తీవ్రంగా ఆందోళన చెందుతోందని, ఆ ప్రాంతంలో శాంతి - భద్రతలకు ముప్పు ఏర్పడిందని మంత్రిత్వ శాఖ తెలిపింది. జరుగుతున్న పరిణామాలను నిశితంగా పరిశీలిస్తున్నామని, అక్కడి రాయబార కార్యాలయాలు భారతీయ సమాజంతో సన్నిహితంగా ఉన్నాయని మంత్రిత్వ శాఖ పేర్కొంది. సమస్యల పరిష్కారానికి దౌత్య మార్గం లో ప్రయత్నించాలని ఇరు దేశాలను కోరింది.

**NSD**

**INDIAN NAVY-AWARDS**

ఈరోజు గోవాలో జరిగే 2024 సంవత్సరపు నావికదళ అవార్డు ప్రదానోత్సవ వేడుకలో నావిక దళ అధిపతి హరికుమార్, శౌర్య, విశిష్ట సేవ అవార్డులను రాష్ట్రపతి తరఫున

అందజేస్తారు.

NSD

**REV. NT.IPL CRICKET**

ఐపిఎల్ క్రికెట్ లో ఈరోజు రెండు మ్యాచ్ లు జరగనున్నాయి. మొదటగా కోల్‌కతాలోని ఈడెన్ గార్డెన్స్ లో జరిగే మ్యాచ్ లో కోల్‌కతా నైట్ రైడర్స్ , లక్నో సూపర్ జెయింట్స్ తో తలపడుతుంది. ఈ మ్యాచ్ మధ్యాహ్నం 3 గంటల 30 నిమిషాలకు ప్రారంభమవుతుంది. రెండవ మ్యాచ్ ముంబైలోని వాంఖేడ్ స్టేడియంలో చెన్నై సూపర్ కింగ్స్, ముంబై ఇండియన్స్ జట్టును ఢీ కొంటుంది. మ్యాచ్ రాత్రి 7 గంటల 30 నిమిషాలకు మొదలవుతుంది.

**NSD**

**SB FSP-1 14/04/2024**

**PM TRIBUTE-AMBEDKAR**

President Droupadi Murmu, Vice President Jagdeep Dhankar and Prime Minister Narendra Modi paid floral tributes to Dr. BR Ambedkar at his statue in the Parliament on his 134th birth anniversary today. They also greeted the nation on this occasion. In a message, the President said, Babasaheb Ambedkar, pioneer of social change and a versatile personality, made exceptional contributions to the country and society as a jurist, educationist, economist, social-reformer and political leader. She further appealed to the people to adopt the ideals of Dr Ambedkar and work collectively for the inclusive development of our country. The Vice President also urged the people to embrace the ideals laid by Dr. Ambedkar and work towards realizing his vision of a just and equitable society.

Meanwhile, the Prime Minister said with advancement of Dr. Ambedkar's vision, the new image of India is entirely different today. He remarked that Dr. Ambedkar's vision served as an inspiration for the development of the country. Mr Modi said, today the initiatives including Make in India, Smart City Mission, Mudra Yojana, Startup India, and Stand Up India are advancing Dr. Ambedkar's vision of inclusive development and nurturing young innovators and entrepreneurs in the country.

**<><>PALLAVI/0925**

**BJP MANIFESTO:**
Senior BJP leader and Prime Minister Narendra Modi released BJP's manifesto named 'Sankalp Patra' for the ensuing Lok Sabha elections today. The manifesto was released in the presence of Senior Party leaders at the Party headquarters in New Delhi. Mr. Modi is addressing the beneficiaries, the party leaders and workers.

**<><><>**

**ELECTION:**
Hectic Campaigning for the first phase of Lok Sabha Elections has intensified with leaders of political parties seeking the support for their candidates. In the first phase, 102 Lok Sabha seats in 17 States and four Union Territories along with 32 Assembly constituencies in Sikkim and 60 assembly seats in Arunachal Pradesh will go to polls on the 19th of April. Senior BJP leader and Prime Minister Narendra Modi will be on a one-day visit to Karnataka today. The Prime Minister will address a public rally in Mysuru in the afternoon and later hold a road show in the coastal city of Mangaluru. Mr Modi will arrive in Kochi tonight to address two public meetings in support of his party candidates.

**SB/ANJALI FSP-I 14.4.24**

**INDIAN NAVY-AWARDS**

Chief of the Naval Staff Admiral R Hari Kumar will present Gallantry and Distinguished Service awards on behalf of the President Droupadi Murmu at the Naval Investiture Ceremony 2024 in Goa today. The ceremony will be organised at naval base INS Hansa to felicitate the Naval personnel who have demonstrated gallantry, leadership, professional accomplishment and distinguished service of a high order. The awards including Nao sena medals (gallantry), Nao sena medals (devotion to duty) and Vishisht seva medals will be presented to the naval personnel at the function. During the ceremony, the CNS will also confer the Capt Ravi Dhir Memorial Gold Medal for promoting Flight Safety and the Lt VK Jain Memorial Gold Medal for pioneering research in the field of Weapon Improvement and Electrical Engineering. Unit Citations to various units will also be awarded at the ceremony. The event will commence with a ceremonial parade and will be witnessed by the spouses and family members of awardees along with several senior officials of the Indian navy.

**<><>PALLAVI/0802 HRS**

**SB FSP-1 14/04/2024**

**MEA-IRAN-ISRAEL**

The Ministry of external affairs today expressed serious concern over the escalating tensions between Israel and Iran. The Ministry said that the country is seriously concerned about the escalation of hostilities between Israel and Iran, which threatens the peace and security in the region. The Ministry also highlighted that it is closely monitoring the evolving situation and the embassies in the region are in close touch with the Indian community. Calling for an immediate de-escalation, the Ministry emphasised the importance to maintaining security and stability in the region. It further urged both the nations to step back from violence and return to the path of diplomacy.

**<><>PALLAVI/0954 HRS**

**SB/ANJALI FSP-1 14/04/2024**

**REv. VISHU - KERALA**

Vishu, the Malayalam New Year, a vibrant and cherished festival is being celebrated with great zeal in Kerala and all over the world. Observed on the first day of the Malayalam month of Medam, Vishu marks the beginning of a new year according to the traditional Malayalam calendar. It is a time of joy, anticipation, and renewed hope an abundant harvest season for the year ahead.

V/C KERALA

Vishu, the festival of harvest and prosperity is the astronomical New Year of Kerala. Lord Krishna is worshipped on this auspicious day, which symbolises abundance in every sense. The day begins with "Vishukkani" the first thing to be seen on this day, in which lord Krishna is adored with kani konna flowers, fruits, vegetables, gold, coins etc..In major temples like Guruvayur, Sree Padmanabhaswamy temple, Sabarimala etc vishu kani and special rituals are being held today, where large number of devotees are flocking from early morning today. The day is marked with, Vishu kaineettam, special sadya,lights,family get together filling the atmosphere with joy and hope for a great year ahead.

*Mayusha for Akashvani News from Thiruvananthapuram*

<>Mayusha. A.M/MAIL/Thiruvananthapuram/0732 HRS

**SB FSP-1 14/04/2024**

**DRDO-ANTI TANK MISSILE**

Defence Research and Development Organisation (DRDO) and the Indian Army conducted successful trials of indigenous Man Portable Anti-tank Guided Missile Weapon System. The Warhead Flight Trials were successfully conducted at Pokhran Field Firing Range in Rajasthan yesterday. The Anti-tank Guided Missile is well-equipped with day and night top attack capability and capable of defeating modern armour-protected Main Battle Tank. The dual-mode seeker functionality is a valuable addition to the missile capability for tank warfare. The Defence Ministry said, the system is now ready for Final User Evaluation Trials for its induction into the Indian Army. Raksha Mantri Rajnath Singh complimented the DRDO and the Indian Army for the successful trial of the system and termed the move as an important step towards achieving self-reliance in advanced technology-based defence system development.

**<><>PALLAVI/1131 HRS**

**SB/ANJALI FSP-I 14.4.24**

**TELANGANA - MIM**

All India Majlis Ithehadul Muslimeen (AIMIM) President Asaduddin Owaisi has said that his party will not have an alliance with any party in Telangana. Expressing faith in the hard work of party candidates, he said that he is optimistic of their victory. Mr Owaisi further said that his party will continue to oppose the BJP-led Union Government over implementation of the Citizenship (Amendment) Act (CAA). The sitting MP from Hyderabad, held a door-to-door campaign in the Falkanuma area of the city yesterday. Speaking with media on the occasion, he said in Uttar Pradesh, the MIM formed PDM (Pichda, Dalit, and Mulsim) with like-minded. MIM has one Lok Sabha seat, Hyderabad out of 17 in Telangana.

**<><>M.S LAKSHMI/HYDERABAD/MAIL/0755 HRS**

**SB FSP-II 14.04.2024**

**DAY IPL CRICKET**

In IPL cricket, two matches will be played today. Kolkata Knight Riders will lock horns with Lucknow Super Giants at the Eden Gardens in Kolkata. The match will begin at 3:30 in the afternoon.

Another match will be played between Mumbai Indians and Chennai Super Kings at Wankhede Stadium in Mumbai. The match will start at 7:30 in the evening.

Yesterday, Rajasthan Royal beat Punjab Kings by three wickets at Maharaja Yadavindra Singh International Cricket Stadium, Mullanpur,

Chandigarh. Put into bat first, Punjab Kings scored 147 for eight in 20 overs. In reply, Rajasthan Royals overhauled the target for the loss of seven wickets in 19.5 overs.

**<><>PAYAL/NET/1106 HRS**